‘సేవాలాల్’ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్ నాయక్

కొత్తగూడెం అర్బన్, డిసెంబర్ 22: సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా లావుడ్యా ప్రసాద్ నాయక్ ఎన్నికయ్యారు. ఆయనకు ఆదివారం నియామక పత్రాన్ని హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కొర్రా మోతీలాల్ నాయక్ అందించారు. ప్రసాద్ నాయక్ నియామకంపై నాయకులు నూనావత్ రాంబాబు నాయక్, బోడా శ్రీనివాస్ నాయక్, ధరావత్ నాగరాజు నాయక్, దేవీలాల్ నాయక్, గణేష్ నాయక్, మంగ నాయక్, చందు నాయక్, నందిని, కుమార్ నాయక్, సురేష్ నాయక్, లక్ష్మణ్, గుగులోత్ శ్రీను నాయక్, రమేష్, హరినాయక్ హర్షం వ్యక్తం చేశారు.

సింగరేణి వేడుకలకు సర్వం సిద్ధం

స్టాళ్లను పరిశీలిస్తున్న ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి

రామవరం, డిసెంబర్ 22: సింగరేణి డే ఘనంగా నిర్వహించేందుకు కొత్తగూడెం ఏరియా అధికారులు సర్వం సిద్ధం చేశారు. ప్రగతి వనాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. వివిధ డిపార్ట్‌మెంట్లకు సంబంధించిన స్టాళ్లను ఏర్పాటు చేశారు. వీటిని ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి ఆదివారం పరిశీలించారు. సివిల్, ఎలక్ట్రికల్ సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఉదయం తొమ్మిది గంటలకు ప్రగతివనంలో జెండా ఆవిష్కరణ, స్టాల్స్ ప్రారంభోత్సవం ఉంటుందని చెప్పారు. వేడుకల షెడ్యూల్‌ను అధికారుల నుంచి తెలుసుకున్నారు.

‘మల్టీ పర్పస్’ రద్దుకు పోరు

మాట్లాడుతున్న జటంగి వెంకన్న

టేకులపల్లి, డిసెంబర్ 22: మల్టీ పర్పస్ విధానం రద్దుకు పంచాయతీ కార్మికులు పోరు సాంచాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జటంగి వెంకన్న పిలుపునిచ్చారు. స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆదివారం సంఘం మండల నిర్మాణ సర్వసభ్య సమావేశం ఈసం మహేష్ అధ్యక్షతన జరిగింది. జెండాను ఐఎఫ్‌టీయూ సీనియర్ నాయకుడు మూడు బిచ్చు ఎగురవేశారు. జటంగి వెంకన్న మాట్లాడుతూ.. మల్టీ పర్పస్ విధానం ద్వారా పంచాయతీ కార్మికులతో ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయిస్తున్నదని, పనికి తగిన వేతనం ఇవ్వడం లేదని విమర్శించారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు కొక్కు సారంగపాణి, తోరేటి నాగేశ్వరరావు, గౌని నాగేశ్వరరావు, డి.ప్రసాద్, నరాటి వెంకటేశ్వర్లు, మోతుకూరి మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ టోర్నీ ప్రారంభం

మాట్లాడుతున్న కొత్వాల శ్రీనివాసరావు

పాల్వంచ, డిసెంబర్ 22: కేటీపీఎస్ బాస్కెట్‌బాల్ గ్రౌండ్‌లో హర్ష, ప్రణీత్ మెమోరియల్ 12వ జిల్లా స్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీని మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఆదివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. రోజూ ఆటలు ఆడితే మానసిక-శారీరక ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వై.వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు ఎర్రంశెట్టి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 22: స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న 1993-94 విద్యా సంవత్సరం బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక ప్రైవేట్ గెస్ట్ హౌస్‌లో జరిగిన సమ్మేళనంలో కలుసుకున్నారు. ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకుని, చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులకు స్వాగతం పలికారు. మధ్యాహ్నం సహపంక్తి భోజనాలు చేశారు.

ఆర్ఎంయూ డివిజనల్ అధ్యక్షుడిగా ఖాజాబాబా

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 22: దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ డివిజనల్ అధ్యక్షుడిగా ఎస్‌కే ఖాజాబా రెండోసారి నియమితులయ్యారు. ఆయన గతంలో యూనియన్ భద్రాచలం రోడ్ బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీగా, బ్రాంచ్ సెక్రటరీగా, డివిజనల్ అసిస్టెంట్‌గా సెక్రటరీగా పనిచేశారు. యూనియన్ కొత్త కమిటీలను జోనల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ శంకర్‌రావు ఆదివారం ప్రకటించారు. డివిజనల్ కార్యదర్శిగా రవీందర్, అధ్యక్షుడిగా ఎస్‌కే ఖాజాబాబా, అసిస్టెంట్ కార్యదర్శులుగా చిలుక స్వామి, శ్రీనివాస్, నాగలక్ష్మి, రమేష్‌కుమార్, జోనల్ కమిటీ సభ్యులుగా శ్రీనివాస్, నవనీత్ సింగ్ ఎన్నికయ్యారు. ఖాజాబాబాను భద్రాచలం బ్రాంచ్ నాయకులు సన్మానించారు.

పీవీ రావు వర్ధంతి

పీవీ రావు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న మాలమహానాడు నాయకులు

భద్రాచలం, డిసెంబర్ 22: మాలమహానాడు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని భూపతిరావు కాలనీలో ఆదివారం మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పీవీ రావు వర్ధంతిని నాయకులు నిర్వహించారు. తొలుత పీవీ రావు చిత్రపటానికి మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పీవీ రావుపై కక్షసాధింపు చర్యలకు పాల్పడ్డారని, వాటిపి పీవీ రావు లెక్కచేయకుండా మాలల హక్కుల కోసం సుప్రీంకోర్టులో వేసిన వర్గీకరణ 2004లో కొట్టేసిన ఘనత పీవీరావుకే దక్కిందన్నారు. కార్యక్రమంలో నాయకులు సుమన్, గంగారావు, రమేశ్, ఝాన్సీ, సంకీర్తన, గంగమ్మ, శ్రీను, కందుల పాపయ్య, చిట్టిబాబు, వరుణ్ పాల్గొన్నారు.

గురుకులంలో గణిత దినోత్సవ వేడుకలు

అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 22: మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతీ బాపూలే గురుకుల కళాశాలలో ఆదివారం గణిత దినోత్సవ వేడుకలను నిర్వహించారు. తొలుత ప్రత్యేకాధికారి బురాన్ రామానుజన్ చిత్రపటానికి పూల మాల వేసి, నివాళి అర్పించారు. గణిత మేధావి రామానుజన్ అసాధారణ ప్రతిభను, గణిత శాస్త్ర ప్రాధాన్యాన్ని వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐటీసీ గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారం

నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌టీయూ మిత్రపక్షాల నాయకులు

బూర్గంపహాడ్, డిసెంబర్ 22: సారపాక ఐటీసీ పీఎస్‌పీడీ యూనిట్‌లో త్వరలో జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో బీఆర్‌టీయూ మిత్రపక్షాల నాయకులు ప్రచారంలో దూసుకుపోతున్నారని బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము శంకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలో కార్మికుల ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశామన్నారు. ప్రచారంలో భాగంగా బీఆర్‌టీయూ, మిత్రపక్షాల నాయకులు కార్మికులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ఐటీసీ గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇప్పటికే అన్ని గ్రామాల్లో ప్రచారం పూర్తిచేశామన్నారు. బీఆర్‌టీయూను గెలిపిస్తే వందశాతం మెడికల్ స్కీం వర్తింపచేస్తామన్నారు. గత 13 వేతన ఒప్పందాల్లో కార్మికులకు జరిగిన అన్యాయం గురించి స్వయంగా కార్మిక కుటుంబాలు చర్చించుకుంటున్నాయని తెలిపారు. త్వరలో జరిగే ఎన్నికల్లో మూడో స్థానం లో ఉన్న బీఆర్‌టీయూ మిత్రపక్షాలకు ఓటు వేస్తామని కార్మిక కుటుంబాలు హామీలు సైతం ఇస్తున్నాయన్నారు. బీఆర్‌టీయూను గెలిపిస్తే బదిలీ కార్మికులకు పర్మినెంట్‌ను సాధిస్తామని, పర్మినెంట్ కార్మికులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఈ-3 గ్రేడ్ క్వార్టర్లను కోరుకున్న ప్రతి కార్మికునికి సాధించి తీరుతామన్నారు. ప్రచార కార్యక్రమంలో బీఆర్‌టీయూ మిత్రపక్షాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మెను విరమింపచేయాలి

ఐడీవోసీ ఎదుట ధర్నా చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

భద్రాచలం, డిసెంబర్ 22: రెండు వారాల నుంచి తమ సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెను విరమింపచేయాలని తెలంగాణ ప్రోగెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రామాచారి, జిల్లా కార్యదర్శి బి.రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సరియా ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం పాత పాల్వంచలోని ఐడీవోసీ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా రామాచారి, రమేష్, సరియ మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మాదిరిగా కేజీబీవీల్లో బోధన, బోధనేతర సిబ్బంది విధులు నిర్వహిస్తూ తక్కువ జీతంతో ఏళ్ల తరబడి పనిచేస్తున్న వీరి శ్రమను గుర్తించి వెంటనే రెగ్యులర్ స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండల స్థాయిలో సీఆర్‌పీ ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు తదితర ఉద్యోగులు ఎంతోకాలంగా వారి హోదాలతో నిమిత్తం లేకుండా అన్ని పనులు నిర్వహిస్తూ విద్యాశాఖకు వన్నె తెస్తున్నారని, వీరికి కూడా రెగ్యులర్ స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై టీపీటీఎఫ్ ప్రచురించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నర్సయ్య, బి.సుధాకర్, టీ.హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

రేపు భద్రాచలంలో బీసీ ఐక్యవేదిక సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఐక్యవేదిక నాయకులు

భద్రాచలం, డిసెంబర్ 22: భద్రాచలంలో మంగళవారం నిర్వహించ తలపెట్టిన బీసీ ఐక్యవేదిక సమావేశాన్ని జయప్రదం చేయాలని బీసీ కులాల కన్వీనర్ బొలిశెట్టి రంగారావు, కో-కన్వీనర్ తాళ్ల రవికుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక వీరబ్రహ్మం కల్యాణ మండపంలో జరిగిన బీసీ ఐక్యవేదిక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటెలెక్చువల్ ఫారం అధ్యక్షులు సంగెం సూర్యారావు భద్రాచలం వస్తున్న సందర్భంగా ఈ సమావేశం నిర్వహించడం జరిగిందని, మంగళవారం జరిగే సమావేశంలో బీసీలు పెద్దసంఖ్యలో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో తమ్మళ్ల వెంకటేశ్వరరావు, కడియం రామాచారి, బండారు నాగేశ్వరరావు, అనుగోజు నర్సింహాచారి, మల్లు యాదవ్, శాంతారావు, గంగాధర్, రాగం నిర్మలనాథం, ఏకుల రామచందర్‌రావు, గండేపల్లి హనుమంతరావు, ఇజ్జగిరి కిరణ్, ఆదినారాయణ, దేవరపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బంజారాల ఆత్మీయ సమ్మేళనం

మాట్లాడుతున్న చందునాయక్

బూర్గంపహాడ్, డిసెంబర్ 22: మండలంలోని సారపాక పుష్కరవనం వద్ద బంజారా(లంబాడీ)ల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. తొలుత గాంధీనగర్ సేవాలాల్ మందిరం నుంచి పూజలు నిర్వహించి భాస్కర్‌నగర్ నుంచి ముత్యాలమ్మ గుడి వరకు యువకులు మోటారుసైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అజ్మీరా రాంజీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సారపాకలో 30 ఏళ్లుగా సర్పంచ్‌గా కొనసాగిన ధరావత్ రాజు, మాజీ సర్పంచ్ ధరావత్ చందునాయక్ సేవలను టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్ కొనియాడారు. కులమతాలకతీతంగా ఇంటి స్థలాలు పంచి ఇటు రాజీవ్‌నగర్ నుంచి తాళ్లగొమ్మూరు వరకు 80శాతం ఇళ్లు కట్టుకునేలా చేశామన్నారు. లంబాడీల అభివృద్ధికి ప్రభుత్వ పథకాలు, ఐటీడీఏలను ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో భద్రునాయక్, అజ్మీరా వెంకన్న, జగన్, రాంబాబు, రఘు, శివ, సురేశ్‌నాయక్, ఏసు, విక్రమ్, రాంబాబు, శ్యామ్, వెంకన్న, సమీర్, లక్ష్మణ్, లంబాడీలు పాల్గొన్నారు.

టేకులపల్లిలో మరో పంచాయతీ ఏర్పాటుకు పతిపాదన

టేకులపల్లి, డిసెంబర్ 22: టేకులపల్లి మండలంలో కొత్త పంచాయతీ ఏర్పాటు కోసం ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కలెక్టర్‌కు మరో పతిపాదన పంపారు. తుమ్మలచెలక, సమ్యతండా, తుమ్మలచెలక స్టేజీ, కొత్తగుంపు గ్రామాలతో కలిపి తుమ్మలచెలక పేరుతో గ్రామ పంచాయతీని ఏర్పాటు చేయాలని కోరుతూ సవరించిన ప్రతిపాదనను ఆదివారం పంపారు. అలాగే, తొమ్మిదో మైలు తండా పంచాయతీలో ఉన్న కొటల్లను బేతంపూడి పంచాయతీలో కలపాలని, బేతంపూడి స్టేజీ (వెంకట్యాతండా) గ్రామాన్ని తొమ్మిదో మైలుతండాలోకి మార్చాలని కోరారు.

టీబీజీకేఎస్ నాయకుల ప్రచారం

ప్రచారం చేస్తున్న నాయకులు

రామవరం, డిసెంబర్ 22: సింగరేణి కొత్తగూడెం ఏరియా సెంట్రల్ వర్క్‌షాప్ క్రెడిట్ సొసైటీ ఎన్నికల్లో టీబీజీకేఎస్ బలపరుస్తున్న వేముల శైలేష్ కిరణ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ నాయకులు ఆదివారం ప్రచారం నిర్వహించారు. జనరల్ సెక్రటరీ, చీఫ్ వైస్ ప్రెసిడెంట్, కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షుడు, కమిటీ సభ్యులు కలిసి ప్రచారం చేశారు. ఆయన గుర్తు ‘గ్యాస్ సిలిండర్’పై ఓటు వేయాలని కోరారు.

సింగరేణి సీఎండీకి అవార్డు పట్ల టీబీజీకేఎస్ హర్షం

మణుగూరు టౌన్, డిసెంబర్ 22: సింగరేణి సీఎండీ బలరాం జాతీయస్థాయిలో ఉత్తమ అవార్డు పొందడం పట్ల టీబీజీకేఎస్ మణుగూరు ఏరియా ఉపాధ్యక్షుడు నాగెల్లి ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. అత్యుత్తమ పర్యావరణ హిత మైనింగ్, సోలార్ ఉత్పాదక సంస్థగా సింగరేణిని నడిపిస్తున్నందువల్ల ప్రతిష్ఠాత్మక ఎనర్షియా అవార్డు లభించడం పట్ల అభినందనీయమని అన్నారు. ఎనర్షియా 17వ పర్యావరణ మైనింగ్ సంప్రదాయేతర ఇంధన వనరుల జాతీయస్థాయిలో ‘ఇండియాస్ బెస్ట్ అండ్ మోస్ట్ సస్టెయినబుల్ కోల్ మైనింగ్ అండ్ ఆపరేషన్ విత్ రెన్యూవబుల్ ఎనర్జీ’ అనే అవార్డును సింగరేణి ఆవిర్భావ దినోత్సవానికి ముందు రోజైన ఆదివారం సింగరేణి సంస్థకు లభించడం సీఎండీ బలరాం అంకితభావానికి, పనితీరుకు నిదర్శనమని అన్నారు. సింగరేణి ప్రగతి కోసం కష్టించి పని చేస్తు ప్రతి ఒక్కరికీ మణుగూరు టీబీజీకేఎస్ తరపున సింగరేణి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఏపీలోని విశాఖపట్నంలో ఆదివారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర ఎలక్ట్రిసిటీ అథారిటీ చైర్మన్ శ్యామ్‌ప్రసాద్ నుంచి సింగరేణి ఉన్నతాధికారులు సత్యనారాయణ, సుభాని ఈ అవార్డును అందుకొని హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సీఎండీ బలరాంకు అందించినట్లు చెప్పారు.

సీపీఐ శతజయంతి ఉత్సవాలను నిర్వహించాలి

అశ్వాపురం, డిసెంబర్ 22: సీపీఐ శతజయంతి ఉత్సవాలను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీ.అయోధ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 28న మణుగూరులో జరిగే పినపాక నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశానికి ప్రజలు తరలిరావాలని కోరారు. దున్నేవానికే భూమి కావాలని, తెలంగాణ సాయుధపోరాటం నడిపి వేలాది ఎకరాలను పేదలకు భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని గుర్తుచేశారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు కమటం వెంకన్న, మండల కార్యదర్శి అనంతనేని సురేశ్, అంగన్‌వాడీ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రెడ్డి అరుణ, సురేందర్‌రెడ్డి, ఎడెల్లి శ్రీను, కాంతిరెడ్డి, రాయపూడి రాకేశ్, మాజీ సర్పంచ్ సీతమ్మ, మండల కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు, ప్రజాసంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

నేడు ఆవిర్భావ దినోత్సవం

మణుగూరు టౌన్, డిసెంబర్ 22: సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం 9:00 గంటలకు భద్రాద్రి స్టేడియంలో సింగరేణి పతాకావిష్కరణ జరుగుతుందని ఏరియా జీఎం దుర్గం రాంచందర్ తెలిపారు. సాయంత్రం ఆరు గంటల నుంచి సినీ, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇంద్రజాలంతో పాటు అనేక ఈవెంట్స్ నిర్వహిస్తామన్నారు.

నేడు కలెక్టరేట్‌లో ‘ప్రజావాణి’: కలెక్టర్

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 22: ఈ నెల 23న (సోమవారం) ఐడీవోసీలో ‘ప్రజావాణి’ కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్: పీవో

భద్రాచలం, డిసెంబర్ 22: స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం ఉదయం 10:30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నిశాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలన్నారు. గిరిజనులు తమ సమస్యలను లిఖితపూర్వకంగా అందజేయాలని కోరారు.

భద్రాద్రి రామయ్యకు నిత్య కల్యాణం

కల్యాణం నిర్వహిస్తున్న అర్చకుడు

భద్రాచలం, డిసెంబర్ 22: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు 108 స్వర్ణపుష్పాలతో అర్చకులు అర్చన జరిపారు. అంతరాలయంలోని ధ్రువమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యపూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దంపతులకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

28నుంచి ఏపీజీవీబీ సేవలకు అంతరాయం

టేకులపల్లి, డిసెంబర్ 22: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్(ఏపీజీవీబీ) పేరును జనవరి 1వ తేదీన తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్(టీజీజీవీబీ)గా మారుతుందని టేకులపల్లి బ్రాంచ్ మేనేజర్ రవి ఒక ప్రకటనలో తెలిపారు. దీని కారణంగా, ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు బ్యాంకు సేవలకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. దీనిని ఖాతాదారులు గమనించాలని కోరారు.

చిన్నారికి పురస్కారం

చుంచుపల్లి, డిసెంబర్ 22: ప్రకృతి ప్రేమికుడైన ఐదేళ్ల చిన్నారి మూడ్ విశ్వామిత్ర చౌహాన్‌కు బాల పురస్కారం వరించింది. హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన ఓ కార్యక్రమంలో ‘భారత్ విభూషణ బాల’ పురస్కాకాన్ని ముఖ్య అతిథి, ఎమ్మెల్సీ కోదండరాం ప్రదానం చేసి అభినందించారు.

చక్ర సిద్ధ వైద్య శిబిరం ప్రారంభం

జూలూరుపాడు, డిసెంబర్ 22: మండలంలోని గుండెపుడి గ్రామంలో ఆదివారం చక్ర సిద్ధ వైద్య శిబిరాన్ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదివారం ప్రారంభించారు. డాక్టర్ సిద్ధమ్మను, నిర్వాహకులు కాళ్లూరి జగదీష్ కుమార్‌ను, యమునా కిషోర్‌ను అభినందించారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

పాల్వంచ, డిసెంబర్ 22: రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలు ఈ నెల 28, 29, 30 తేదీల్లో నల్గొండ పట్టణంలో జరగనున్నాయి. వీటి ప్రచార వాల్ పోస్టర్‌ను పాల్వంచలోని ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి వెంకటేశ్వర్లు ఆదివారం ఆవిష్కరించారు. నాయకులు యాకూబ్‌పాషా, విజయభాస్కర్, ఎం.శ్రీనివాసరావు, అంబ్రికా జాదవ్, హరిసింగ్, వెంకన్న పాల్గొన్నారు.

‘ఆటో, మోటర్ వర్కర్స్’ రాష్ట్ర కార్యదర్శిగా వెంకన్న

ఇల్లెందు, డిసెంబర్ 22: తెలంగాణ రాష్ట్ర ఆటో అండ్ మోటర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా ఇల్లెందు పట్టణానికి చెందిన పాయం వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యూనియన్ 2వ రాష్ట్ర మహాసభ ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. 16మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. నాయకులు జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, సిద్ధు, చంద్రశేఖర్, రమేశ్, మదార్, చింటు పాల్గొన్నారు.

సింగరేణి ఉత్తమ ఉద్యోగుల ప్రకటన

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 22: సింగరేణి ఇల్లెందు ఏరియాలోని ఉత్తమ ఉద్యోగులను జీఎం ఈసం కృష్ణయ్య ఆదివారం తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రకటించారు. వీరిలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయి స్వరూప్, డిప్యూటీ మేనేజర్ వి.కిషన్, జి.సత్యరాజ్, కనక రాజు ఉన్నారు.



నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337306

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఇద్దరు మావోయిస్టుల లొంగుబాటు

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 22 : ఛత్తీస్‌గఢ్ - మహారాష్ట్ర సరిహద్దుల్లోని గడ్చిరోలి జిల్లాలో రూ.8 లక్షల రివార్డు ఉన్న ఇద్దరు హార్డ్‌కోర్ మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వివరాల్లోకెళ్తే.. మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా పోలీసుల ఎదుట రామ్ను, రమేష్ అనే ఇద్దరు మావోయిస్టులు ఆదివారం లొంగిపోయారు. వీరిలో రామ్నుపై రూ.6 లక్షల రివార్డు, రమేష్‌పై రూ.2 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. వీరిద్దరు గతంలో అనేక నేర సంఘటనల్లో పాల్గొన్నట్లు అక్కడి పోలీస్ అధికారులు ధ్రువీకరించారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

భద్రాచలం, డిసెంబర్ 22: భద్రాచలంలోని ఓ లాడ్జిలో వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. పాల్వంచకు చెందిన వీరస్వామి (30) భద్రాచలంలోని న్యూ శరణం రెసిడెన్సీలో రూం అద్దెకు తీసుకుని అందులో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చంటి మృతికి గల కారణాలు తెలియరాలేదు. మృతుడి ఛాతిపై మహిళ పాస్‌ఫోటో ఉందని పోలీసులు గుర్తించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్ర వాహనం ఢీ కొని వ్యక్తికి తీవ్రగాయాలు

దుమ్ముగూడెం, డిసెంబర్ 22: రోడ్డు దాటుతున్న వ్యక్తిని ముగ్గురు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వస్తూ ఢీ కొనడంతో తీవ్ర గాయాలైన ఘటన శనివారం సాయంత్రం మండలంలోని నర్సాపురంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సాపురం గ్రామానికి చెందిన కనుకు వెంకటరామయ్య భద్రాచలం నుంచి వచ్చి ఆటో దిగి రోడ్డు దాటుతుండగా చర్ల వైపు నుంచి ముగ్గురు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వస్తు వెంకటరామయ్యను ఢీకొట్టడంతో ఎడమకాలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. 108లో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ద్విచక్రవాహనంపై ఉన్న చర్లకు చెందిన ముగ్గురు వ్యక్తులకు స్వల్పంగా గాయాలయ్యాయి.

మతిస్థిమితం లేని యువతిపై లైంగిక దాడికియత్నం

పినపాక, డిసెంబర్ 22: మతిస్థిమితం లేని యువతిపై లైంగికదాడికి యత్నించిన వ్యక్తిపై కేసు నమోదైన ఘటన పినపాక మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చేగర్శల గ్రామానికి చెందిన తోట దుర్గయ్య అదేగ్రామానికి చెందిన మతిస్థిమితం లేని యువతిపై శనివారం రాత్రి ఆమె ఇంట్లో ఎవరూ లేని సమయంలో లైంగికదాడికి యత్నించాడు. ఈ క్రమంలో ఆమె కేకలు వేయడంతో దుర్గయ్య అక్కడి నుంచి పారిపోయాడు. ఈ సమయంలో అదే గ్రామానికి చెందిన ముక్కెర శ్రీను ఇంట్లోకి ఎవరూ రాకుండా కాపలా ఉన్నాడు. ఈ విషయమై పోలీస్ స్టేషన్‌లో యువతి తండ్రి ఫిర్యాదు చేయగా ఇద్దరిపై కేసు నమోదు చేసి, అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

పాల్వంచ రూరల్, డిసెంబర్ 22: మండలంలోని లక్ష్మీదేవిపల్లి(ఎస్)కి చెందిన నిరుపేద కూలీ వరికోల్లి రామారావు, ఇటీవల క్యాన్సర్ వ్యాధితో మృతిచెందాడు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తమను తాము పోషించుకునేందుకు వారు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న అక్కడి గ్రామస్తులు చలించిపోయారు. అంతా కలిసి రూ.50 వేలు జమ చేసి, రామారావు కుమార్తెలకు ఆదివారం అందించారు. మాజీ సర్పంచ్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.